కర్నూలు | నంద్యాల
వార్త
15 ఫిబ్రవరి 2023 బుధవారం పేజీలు 4

ఎన్నికలను.. సమర్థవంతంగా నిర్వహించండి

ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష

కర్నూలు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలు పాటిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆర్ఓ, ఎఆర్ఓ లను ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. మంగళవారం విజయ వాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఆర్ఓ, ఎఆర్ఓ లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు 16 వ తేదీ నుండి స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫామ్-1 కి సంబంధించిన నోటీస్ లు జిల్లా కార్యాలయాలు, మండల కార్యాలయాలకు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ ల విత్ డ్రా కి సంబంధించి ఎన్నికల చట్టం ప్రకారం రెండోవ శనివారం, నాల్గోవ శనివారం సెలవులుగా పరిగణలోకి తీసుకోవడం జరగదని, మహా శివరాత్రి ని సెలవుగా పరి గణలోకి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ వేసే ప్రతి యొక్క అభ్యర్థి రాష్ట్రంలో ఎక్కడైనా ఓటర్ గా గుర్తింపు ఉండాలని అందుకు సంబంధించిన ఓటర్ ప్రూఫ్ కూడా నామినేషన్ పత్రాలతో సమర్పించేలా చూడాలని అన్నారు. నామి నేషన్ స్క్రూటినీ ప్రక్రియ తప్పకుండా రిటర్నింగ్ అధికారి మాత్రమే చేయాలని పేర్కొన్నారు. ఎంసీఎంసి టీమ్ లు త్వరిత గతిన ఏర్పాటు చేయాలన్నారు.. నామినేషన్ నుండి కౌంటింగ్ వరకు వెబ్ కాస్టింగ్ మరియు వీడియోగ్రఫీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల భద్రతే.. తమ ప్రథమ కర్తవ్యం..!

- భక్తుల సౌకర్యార్థం నూతన పోలిస్ స్టేషన్
- జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్
- పీఠాధిపతితో కలిసి నూతన పోలిస్ స్టేషన్ ప్రారంభం

మంత్రాలయం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి భక్తుల భద్రతే తమప్రధాన కర్తవ్యమని జిల్లా ఎస్పి సిద్దార్థ్ కౌశల్ అన్నారు. మంగళవారం శ్రీమఠం ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలిస్ స్టేషన్‌ను శ్రీమఠం పీఠాధిపతి శ్రీసుబుదేంద్రతీర్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై అధికసంఖ్యలో భక్తులు మంత్రాలయం విచ్చేస్తుంటారన్నారు. అందుకోసమే భక్తుల సౌకర్యార్థం నూతనంగా టూరిస్ట్ పోలిస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముఖ్యంగా పర్యాటకుల భంద్రత, సేవాభావంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించినట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 పర్యాటక ప్రాంతాల్లో ఈ టూరిస్ట్ పోలిస్ స్టేషన్‌లు ఏర్పాటుచేశామన్నారు. మంత్రాలయం టూరిస్ట్ పోలిస్ స్టేషన్‌లో ఒక ఎస్ఐ, 7 మంది పోలీసులు, రొటేషన్ పద్ధతిలో విధులు నిర్వహిస్తారన్నారు. భక్తులకు ఆపద, ప్రమాదం జరిగిన సమయాలలో పోలీసులు అప్రమత్తంగా ఉండి భక్తుల భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా విధులు నిర్వహిస్తారని తెలిపారు. భక్తులతో పాటు విఐపిలు, ప్రజా ప్రతినిధులు ఎక్కువగా వస్తూ ఉంటారని కాబట్టి గట్టి భద్రత కల్పిస్తున్నట్లు వెల్లడించారు. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు మాట్లాడుతూ పోలిస్ శాఖకు శ్రీమఠం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. శ్రీమఠం తరుపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. దేశంలోని పర్యాటక ప్రాంతాల్లో మంత్రాలయం ఒకటిగా అభివృద్ధి చెందుతున్నట్లు స్పష్టం చేశారు. సెలవు రోజులలో లక్షల సంఖ్యలో భక్తులు మంత్రాలయం వస్తూ ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి ప్రసాద్, డిఎస్పి వినోద్ కుమార్, సిఐ శ్రీనివాసులు, కమ్యూనికేషన్ సిఐ మనోహర్, ఎస్ఐలు వేణుగోపాల్‌రాజు, కిరణ్‌బాబు, శ్రీమఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తగ్గుముఖం పట్టిన.. పత్తి ధర..!

- మూతపడుతున్న పరిశ్రమలు
- రైతన్నలకు వ్యవసాయ భారం

ఆదోని రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త కొన్ని పరిశ్రమలు కొనుగోలు చేసిన పత్తి విత్తనాలు (బెల్)దూదిని అమ్ముకోలేక నిల్వ ఉంచుకున్నారు. దీంతో పరిశ్రమ యజమానులు వ్యాపారం నష్ట పోతూ పత్తి కొనుగోలు చేయలేక కొన్ని పరిశ్రమలను మూసి వేసుకున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పత్తిగింజలు క్వింటాలు ధర రూ.2900లు నుంచి రూ.3400, గతంలో రూ.3250ల నుండి రూ.3700లు ఉండేది. ప్రస్తుతం పత్తి దూది ధర రూ.52000ల నుండి రూ.57000వరకు ఉంది. గతంలో రూ.54000ల నుండి రూ.60000వరకు నడిచింది. పరిశ్రమల యజమానులు మాట్లాడుతూ మార్కెట్‌లో పత్తి కొనుగోలు చేసిన రోజు ఒక ధర ఉంటే మేము దూది విత్తనాలు అమ్మితే రోజు రోజుకి ధరలు తగ్గుతున్నాయని దీంతో పరిశ్రమ యజమానులు పూర్తిగా నష్టపోతున్నామని అంటున్నారు. దీనికి తోడు విద్యుత్ చార్జీలు కూడా పెరిగాయన్నారు. అటు మార్కెట్‌లో ధరలు లేక ఇటు విద్యుత్ చార్జీలతో పూర్తిగా నష్టపోవాల్సి వస్తుందని అందువలనే పరిశ్రమలు మూసేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

రైతన్న వర్షాన్ని నమ్ముకుని వేలకు వేలు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తున్నారు. నాసిరకం పత్తి విత్తనాలు అతివృష్టి.. అనావృష్టి.. వలన పంట దిగుబడిలు నామమాత్రంగా వస్తున్నాయి. దానికి తోడు గిట్టుబాటు ధర దొరక్క రైతన్నలు అప్పుల పాలవుతున్నారు. గత ఏడాది రూ.13వేలపైచిలుకు పత్తి ధర పలికింది. ప్రస్తుతం మాత్రం రూ.8వేల లోపు ధరలు పలకడంతో రైతన్నకు గిట్టుబాటు ధర దొరకక అప్పుల పాలవుతున్నారు. దీంతో రైతులు పండించిన పత్తిని గిట్టుధర వచ్చినప్పుడే అమ్ముదాంలే అని కొందరు రైతులు ఇంటి వద్దనే నిల్వ చేసుకున్నారు. దీంతో పరిశ్రమలు కొన్ని నామమాత్రంగా నడుస్తున్నాయి.

దామోదరం సంజీవయ్య ఆశయాలను..
ఆదర్శంగా తీసుకుందాం

కర్నూలు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : దామోదరం సంజీవయ్య గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని నడుచుకుందామని జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రి కీ.శే. దామోదరం సంజీవయ్య 102వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని దామోదరం సంజీవయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ నాగేశ్వర రావు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య పని చేశారని, 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత అతనికే దక్కిందని పేర్కొన్నారు. ప్రభుత్వంలో పారిశ్రామికాభివృద్ధికి తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారని అన్నారు. నీతి, నిజాయితీ, విలువలతో కూడిన మహోన్నత వ్యక్తి దామోదరం సంజీవయ్యని అందుకే ఉన్నత పదవులన్నీ ఆయనకు వచ్చాయన్నారు. 1960 వ సంవత్సరం జనవరి 10 వ తేదీన ఆంధ్ర రాష్ట్ర తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య ఎన్నికయారని అన్నారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించడం జరిగిందని పేర్కొన్నారు. 1967లో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు, ప్రమాదం నుంచి కోలుకోలేక 1972 మే 7 వ తేదీ రాత్రి 10:30 గంటలకు ఢిల్లీలో మరణించాడం జరిగిందని తెలిపారు. ఆయన అంత్యక్రియలు మే 9వ తేదీన సికింద్రాబాద్ లోని పాటిగడ్డలో అధికార లాంఛనాలతో జరిగాయని ఆయన స్మారకార్థం పాటిగడ్డ సమీపమున ఒక ఉద్యానవనమును పెంచి సంజీవయ్య పార్కు అని అతని పేరు మీద పెట్టారని అన్నారు. అంతే కాకుండా 2008 విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీకి ఆయన జ్ఞాపకార్థం 2012 లో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ గా పేరు మార్చారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డిడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, ఏఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

మోడీ కబడ్డీ పోస్టర్ల విడుదల..

కర్నూలు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : మాజీ రాజ్యసభ సబ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు టీజీ వెంకటేష్ మోడీ కబడ్డీ టోర్నమెంట్ పోస్టర్లను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో మోడీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నందు ఈనెల 16,17 తేదీలలో ఈ టోర్నమెంట్ ఉంటుందని యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు తలారి సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస ఆచారి తెలిపారు. ఈ టోర్నమెంట్ కు పాల్గొనదలచిన వారు.7893744858.. 8886885260 ఈ నెంబర్లకు ఫోన్ చేసి టీం పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఓపెన్ క్యాటగిరి మెన్స్ లో జరిగే పోటీల్లో మొదటి బహుమతి 20వేల రూపాయలు 2వ బహుమతి 15 వేలు 3వ బహుమతి వేలు 4వ బహుమతి 5 వేలు ఉంటుందని, జూనియర్ బాలురు 70 కేజీల లోపు, 18 సంవత్సరాల లోపు వారికి మొదటి బహుమతి 15 వేల రూపాయలు, 2వ బహుమతి 8 వేలు, 3వ బహుమతి 5 వేలు4వ బహుమతి 3 వేల రూపాయలు ఉంటుందని, ఓపెన్ క్యాటగిరి మహిళల విభాగంలో మొదటి బహుమతి10 వేల రూపాయలు, 2వ బహుమతి 5 వేలు, 3వ బహుమతి 3 వేలు4వ బహుమతి 2వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి గారు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సబ్యులు దినేష్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కటికే ప్రసాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘు రాజు అంజి సునీత లోకేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ శరత్ తదితరులు పాల్గొన్నారు..

సిడిపిఓల పనితీరు మార్చుకోకపోతే సస్పెండ్ చేసేందుకు వెనుకాడను

- జిల్లాలో బడిబయట ఉన్న పిల్లలు 7,716 మంది
- తప్పుడు రికార్డులు చూపుతున్నారు : జిల్లా కలెక్టరు అసంతృప్తి

నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారులు అందరు చురుగ్గా పనిచేసి రికార్డుల్లో పొందుపరచాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో ప్రగతి లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. స్త్రీ శిశుసంక్షేమశాఖ పిడి లీలావతి, డిఎంఅండ ్హెచ్ఓ డా.వెంకటరమణ, డిఇఓ అనురాధ, డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డి, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, సంబంధిత అధి కారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు మాట్లా డుతూ జిల్లాలో 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో అధికారులు అప్రమత్తంగా వ్యవహా రించాలన్నారు. రక్తహీనత, పోషకాహారలోపం, ఆహారం, ఆరోగ్యం, ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు అధికారులు చురుగ్గా పనిచేయాలని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనితీరు అస్తవ్యస్తంగా ఉందని డేటా తప్పుల తడకగా ఉందన్నారు. మిడుతూరు 59 శాతం, దొర్ని పాడు 54 శాతం మంది పిల్లల బరువు, ఎత్తు తక్కువగా ఉన్నట్లు చూపుతు న్నారని సిఇపిఓల పనితీరు మెరుగుపరు చుకోవాలని లేదంటే సస్పెండ్ చేస్తానని హెచ్చ రించారు. మండల సమైక్య సంఘాల అధ్వర్యం లో విస్తృత ప్రచారం చేసేలా చర్యలు తీసుకోవా లని పేర్కొన్నారు. 10-19 సంవత ్సరాల మధ్యవయసు గల 35,371 మంది కౌమారదశ బాలికల్లో రక్తహీనత ఉన్నట్లు గుర్తించారని ఎఎన్ఎంల ద్వారా, ఆశా వర్కర్ల ద్వారా పరీక్షలు నిర్వహించాలన్నారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 3800 మంది బాలికలోల రక్తహీ నత వైద్యపరీక్షలు నిర్వహించాలని అదేశించారు. జిల్లాలో బడి బయట ఉన్న 7,716 మంది విద్యార్థులున్నట్లు రికార్డులు చెబుతున్నాయని ఇందులో 6981 మంది విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించినట్లు లెక్కలు చెబుతున్నారే తప్పా సరైన రికార్డులు చూపెట్టడం లేదని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఇఓలు, అధికారులు చర్యలు తీసుకోవాలని అదేశించారు. నాడు నేడు పనుల ప్రగతి సమీక్షించారు. సమా వేశంలో సిడిపిఓలు, ఎపిఎంలు, ఎంఇఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

టిజివి సంస్థల ఆధ్వర్యంలో శివస్వాములకు భిక్ష

కర్నూలు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : టిజివి సంస్థల సహకారంతో కర్నూలు నగరంలో శివస్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని కొత్త అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న కైలాసగిరి దేవాలయంలో శివస్వాములు, శ్రీశైలం పాదయాత్రికులకు టీజీవీ సంస్థల ఆధ్వర్యంలో బిక్షను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిజి భరత్ ప్రత్యేక పూజలు చేసి స్వాములకు బిక్ష వడ్డించారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ శివస్వాములకు బిక్ష ఏర్పాటుచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శివస్వాములు దీక్షలో ఎంతో నిష్టతో ఉంటారని, దీక్ష పూర్తైన తర్వాత కూడా మంచి అలవాట్లను కొనసాగించుకోవాలన్నారు. కరోనా లాంటి భయంకరమైన వ్యాధులు మళ్లీ రాకూడదని దేవుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇక శివస్వాముల బిక్ష కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్న నిర్వాహకులను అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, తదితరులు పాల్గొన్నారు.

వరిలో పర్యావరణ విశ్లేషణ పాటిస్తే అధిక దిగుబడులు

వి.తిమ్మాపురం(మంత్రాలయం),ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: మండలంలో వరిపంట సాగుచేసిన రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేసే పర్యావరణ విశ్లేషణ పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడిఏ మహమ్మద్ ఖాద్రి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని వి.తిమ్మాపురం,వగరూరు గ్రామాల్లో వరిపంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ వరిపంటలో వివిధ రకాల సాలెపురుగులు ఉంటాయన్నారు. ఈ పురుగులు పంటలోని శత్రు పురుగులను తిని వాటి ఉధృతిని తగ్గిస్తాయన్నారు.తద్వారా రైతులు వరిపంటలో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. తోడేలు,శివంగి,లింఫ్,పొట్టి వంటి అనేక రకాల సాలె పురుగులను వరిపంటలో గమనించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ గణేష్,ఏఈఓలు నరసింహుడు,రేఖామాధురి సర్పంచ్ వీరారెడ్డి ఆయా గ్రామాల విఏఏలు,విహెచ్ఏలు,ఎంపిఈఓలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

సహస్రముఖ స్వరూపుడు శ్రీ శంకరమల్లేశ్వరుడు

జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : ప్రకృతి రమణీయతకు పుట్టినిల్లుగా, భక్తుల పాలిట ఇలవేల్పుగా, అధ్యాత్మిక చింతనాపరులకు ముఖ్య కేంద్రంగా వెలసిల్లుతుంది శ్రీ శంకరమల్లేశ్వర స్వామి క్షేత్రం. మండలంలోని తూడిచెర్ల సమీపంలో శంకరమల్లయ్య కొట్టాలలో వెలసిన శ్రీ శంకరమల్లేశ్వరుడు తన కరుణ, కటాక్షాలు అందుకునే భక్తకోటికి మహిమాన్విత స్వరూపుడుగా దర్శనమిస్తున్న స్వామి శివరాత్రి ఉత్సవాలకు జరుపుకునేందుకు సిద్ధమైయాడు. భక్తులకు సహస్రముఖ స్వరూపుడై నిత్యం దర్శనం ఇవ్వడం ఇక్కటి ప్రత్యేకత. దేవాలయం పక్కలోనే పచ్చనిపైర్లు, ఒకవైపు ఎస్ఆర్‌బిసి, మరో వైపు కెసి కాలువల ద్వారా నీరు ప్రవహించడం, ఏపుగా పెరిగిన చెట్లు వుండడంతో ఆలయానికి ఎంతో శోభా చేకూరుతుంది. సుమారు 600 సంవత్సరాల క్రితం దేవాలయాన్ని ప్రతిష్ఠించారని ప్రతీతి. మొదట అంబాభవాని అనంతరం శ్రీ శంకరమల్లేశ్వర స్వామి విగ్రహాలను మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురం నుంచి తెచ్చి ప్రతిష్ఠించినట్లు చరిత్ర చెబుతుంది. అష్టదశ శక్తిపీఠం, జ్యోతిర్లింగక్షేత్రంగా కలిసి వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ దేవీ వార్లకు నిలయమైన దివ్యక్షేత్రం శ్రీశైలం తరువాత శ్రీ శంకరమల్లేశ్వర స్వామిగా చెప్పవచ్చు. శివరాత్రి పండుగ సందర్భంగా అమ్మవారు రోజుకో అలంకారంతో భక్తులకు దర్శనమిస్తుంది. శ్రీ శంకరమల్లేశ్వర, భ్రమరాంబదేవిల సమేతమైన స్వామివారి సన్నిధానం భక్తులకు సంతాన వరప్రసాదంలా మారింది.

శివరాత్రి ఉత్సవాలు : మహా శివరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు శుక్రవారం(17వతేదిన)గణపతి పూజ, పుణ్యాహవాచనం, పతాక ఆవిష్కరణ, శ్రీ అంభాభావనికి పంచమృతాభిషేకం, అభిషేకార్చనలు, కుంకుమార్చన, శనివారం (18వతేదిన) తెల్లవారుఝామున రుద్రాబిషేకం, రాత్రి లింగోద్భావం, స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఇఓ ఎజనార్ధన్ శెట్టి తెలిపారు. ఆదివారం(19 వతేదిన) ఉత్సవమూర్తుల ఊరేగింపు, అదే రోజు ఉదయం సామూహిక భోణాల పాదయాత్ర తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు.

శ్రీమఠంలో ఘనంగా హరికథామృతసార పారాయణం

మంత్రాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ హరికథామృతసార పారాయణం మంగవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం శ్రీ గురుసార్వభౌమ దాససాహిత ప్రాజెక్ట్ మంత్రాలయం వారి ఆధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ముఖ్య అథితిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భజన మండలి భక్తులు పాల్గొని స్వామివారి గీతాలను ఆలపించారు.ఈ భక్తులనుద్దేశించి పీఠాధిపతి అనుగ్రహ సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్ జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి,ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాపు సంక్షేమ కోసం ఐక్యంగా కృషి చేయాలి

నందికొట్కూరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: కాపు సంక్షేమ కోసం ఐక్యంగా కృషి చేయాలని అందుకు బి.శ్రీధర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీనవనంది పాఠశాలలో కాపు సంక్షేమ సేన కమిటీ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సంధర్భంగా పూజల రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతు భవిషత్తులో కె.ఎస్.ఎస్. బలోపేతం అయ్యేందుకు యువతకు దిశ నిర్దేశ్యం చేశారు. అంతే కాకుండా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలలో ఈడ్ఢభ్ఖ్మ్ఎస్ రిజర్వేషన్ అంశాన్ని చర్చించారు. హరిరామజోగయ్య నాయకత్వంలో కాపు,బలిజల ఐక్యతగా పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండ్లెం రామిరెడ్డి, కమతం సుబ్బారెడ్డి, సుధాకర్ దినేష్ లోకేష్, మద్దిలేటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో 504 గృహ సారధులు రెడి

నందికొట్కూరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి రెండవ సారి అధికార ఫీఠం దక్కించుకునేందుకు తన సైన్యాన్ని అన్ని హంగులతో సమయాత్తం చేస్తున్నారు. అందులో భాగంగానే పట్టణంలో 504 మంది గృహ రథసారధుల ఎంపిక పూర్తి అయింది. ఇప్పటి వరకు 50 ఇళ్ళకు ఒక వాలెంటీర్‌తో పాలన సాగించడం జరిగింది. అయితే 2024లో గెలుపే లక్ష్యంగా వాలెంటరీలపై గృహ రథసారధులు, వీరిపై కన్వీనర్లు నిఘా నేత్రాలుగా పని చేసి పార్టీని గెలిపే లక్ష ంగా పనిచేయాలని ఆదేశాలు. ఇంత వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం వాలెంటీర్ల పర్యవేక్షణలో లబ్దిదారులకు అందాయి. రథసారధులు, వాలెంటీర్లు సయుక్తంగా జగనన్న పథకాల గురించి గడప గడపకు మన ప్రభుత్వం తరహాలో గృహాలను సంధర్శించి ఇంకా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వాటిని సంభంధిత అధికారుల ద్వార లబ్దిదారులకు వంద శాతం అందేలా చూసే భాధ్యత వీరిపై ఉంటుందని నాయకులు చెబుతున్నారు. కిందస్థాయి నుండి పార్టీ నాయకత్వం పని చేయాలన్నదే సి.యం.నిర్ణయమని, చేసిన పథకాలు వివరించేందుకు ఇంత పెద్ద ఎత్తున యంత్రాంగాన్ని తయారు చేయడం దేశంలో ఎక్కడ లేదని చర్చించుకుంటున్నారు. అయితే కొంత కాలంగా వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రభుత్వ విధివిధానాలపై సి.యం.జగన్ ప్రత్యేక దృష్టిపెట్టి పార్టీ స్థితిగతులపై సమాచారం సేకరించారు. అందులో బాగంగానే ఎవరు ఊహించని విధంగా ఎక్కడ లేని విధంగా గడప గడప అనే కార్యక్రమం పేరుతో ప్రజలచే ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలు ఇంటింటికి తిరగాలనే కఠినంగా ఆదేశాలు ఇస్తూ ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నా వారికి మాత్రమే రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో సీటు ఇవ్వడం జరుగుతుందని తేల్చి చెప్పారు. దీంతో మెజార్టీ శాసనసభ్యులు ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించి చెప్పారు. సి.యం.జగన్ తాను అనుకొన్న ఫలితాలు ఈ కార్యక్రమం ద్వారా మెరుగు పడడంతో అదే అదే ఉత్సాహంతో వాలెంటరీలు లాగానే గృహ సారధులను ఎంపిక చేసి సంచనాలు సృష్టిస్తున్నారు. ఈ వ్యవస్థను చూచి కొందరు పెదవి విరిచిన గృహ సారధుల ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యే దిశగా అగడుగులు వేస్తుంది. వైకాపా నాయకులే కాదు వాలెంటరీ, గృహసారధుల వ్యవస్థ భవిషత్తులో పార్టీకి బలంగా పునాదులు వేసే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా మరో సారి అధికారం చేజిక్కుంచుకుంటే సంచనల రాజకీయసంస్కరణలకు వై.యస్.ఆర్.సి.పి. నాంది పలికినట్లు అవుతుంది.

అంబేద్కర్ విగ్రహంపై దుండగల దాడి

– నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త: నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన సంఘటన చోటుచేసుకుంది. అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలును, ముక్కును ధ్వంసం చేశారు. కుట్రపన్ని దుండగలు విగ్రహం చేతివేలును, ముక్కుపై కంటిపై రాళ్లతో దాడిచేసి తలపై రాళ్ళను పెట్టి కాళ్ళ వద్ద పేపర్లతో మంటపెట్టారు. జరిగిన ఘటనపై తీవ్రస్థాయిలో దళిత సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి సంఘాలు, టిడిపి పార్టీ, ముస్లీం లీగ్ నాయకులు తీవ్ర అందోళన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన దృష్టిలో వుంచుకొని పోలీసులు డాగ్‌స్క్వాడ్‌ను పిలిపించారు. నిందితుల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. సమీప ప్రాంతాల్లో ఉన్న సిసి పుటేజిను కూడ పరిశీలించారు. భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ వి గ్రహానికి ఈరోజు భద్రత లేకపోవడం విశేషమన్నారు. భారతదేశంలో ఉన్న ప్రతిఒక్క కులానికి, మతానికి మానవత్వానికి జీవించే హక్కు, నడుచుకునే హక్కులను రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం ఇది కొందరి అకతాయి పనులు కాదని మత విద్వేశ్యాలు రెచ్చకొట్టడానికి ఇలాంటి కార్య క్రమాలు చేశారన్నారు. గత రెండు సంవత్సరాల కాలం నుంచి అంబేద్కర్ విగ్రహాన్ని బొమ్మలసత్రం ప్రాంతం నుంచి ఎస్‌బిఐ కాలనీ సెంటర్‌లో ఏర్పాటు చేయాలని దళిత సంఘాలు, ఎస్సీ, ఎస్టీ నాయకులు పెద్ద ఎత్తున అందోళన చేశాయి. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్‌కు, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి వినతిపత్రాలను సమర్పించారు. వెంటనే విగ్రహాన్ని ఎస్‌బిఐ సెంటర్‌లో ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చి సంవత్సరాలు గడిచినా ఇక్కడికి తరలించలేదని అందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఎస్‌బిఐ సెంటర్‌లో డా.బాబాసాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నేడే బండేగురుని రథోత్సవం...రమణీయం

నందవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః మండల పరిధిలోని పూలచింత గ్రామంలో నేడు 117వ బండే గురుస్వాములు రథోత్సవం రమణియంగా జరుగుతుందని మఠం వ్యవస్థాపకుడు 5వ పీఠాధిపతి శ్రీ జయశంకర్‌స్వామి తెలిపారు. నేడు ముందుగా వేకువజామున 6 గంటల నుంచి 8 గంటల వరకు మఠంలో పరమ పూజ్య శ్రీ వర బండే గురు మూర్తికి విభూతి, కుంకుమార్చన, రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ, కర్నాటక మఠం భక్తులకు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రామంలో పురవీధుల గుండా పల్లకీ సేవ, నందికోలు 4 గంటలకు రథోత్సవం, రాత్రి 10 గంటలకు అఖండ భజన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు ఈకార్యక్రమంలో తన, మన, ధన సేవలతో శ్రీ వర బండే గురువుల కృపకు పాత్రులు అవుతారని బండే గురు స్వామి, గ్రామ సర్పంచ్ అక్కమ్మవ్వల తెలిపారు.

నేడే బండేగురుని రథోత్సవం...రమణీయం

నందవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః మండల పరిధిలోని పూలచింత గ్రామంలో నేడు 117వ బండే గురుస్వాములు రథోత్సవం రమణియంగా జరుగుతుందని మఠం వ్యవస్థాపకుడు 5వ పీఠాధిపతి శ్రీ జయశంకర్‌స్వామి తెలిపారు. నేడు ముందుగా వేకువజామున 6 గంటల నుంచి 8 గంటల వరకు మఠంలో పరమ పూజ్య శ్రీ వర బండే గురు మూర్తికి విభూతి, కుంకుమార్చన, రుద్రాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ, కర్నాటక మఠం భక్తులకు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రామంలో పురవీధుల గుండా పల్లకీ సేవ, నందికోలు 4 గంటలకు రథోత్సవం, రాత్రి 10 గంటలకు అఖండ భజన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు ఈకార్యక్రమంలో తన, మన, ధన సేవలతో శ్రీ వర బండే గురువుల కృపకు పాత్రులు అవుతారని బండే గురు స్వామి, గ్రామ సర్పంచ్ అక్కమ్మవ్వల తెలిపారు.

మల్లన్న స్వామి చల్లగా చూడయ్యా

తరువాయి.. పురవీదులన్ని ఓంకారనాధంతో మారు మ్రొగుతున్నాయి.భక్తులకు శ్రీస్వామి అమ్మవారు మయూర వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చి ఊరేగారు.టిటిడి దేవస్థానం,శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానం వారిచే శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టవస్త్రాలు సమర్పించారు.గత ఏడాది 9 లక్షల మంది భక్తులు శ్రీశైలదర్శనం చేసుకుంటే ఈ ఏడాది మరింతగా 13 లక్షల మంది వరకు కూడా బ్రహ్మోత్సవాలకు తరలివస్తారని అంచన వేస్తు శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న స్పష్టం చేసారు.మహాశివరాత్రి ముందురోజు 1 లక్షమంది,శివరాత్రి రోజున ఒకటిన్నర లక్షల మంది క్షేత్రంకు తరలివస్తారని పేర్కన్నారు.ఈ నేపథ్యంలో దేవస్థానం అన్ని ఏర్పాట్లను సక్రమంగా నిర్వర్తించేదుకు సన్నద్ధమైందని అన్నారు.మహాశివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదుకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నాల్గవ రోజైన మంగళవారం శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి.అనంతరం లోక కలా్యణ కోసం జపాలు,పారయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యవాహనాలు,రుద్రహోమం,చండీహోమం,కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోష కాల పూజలు,జపానుష్టానాలు,రుద్రపారాయణలు,హోమాలు జరపించబడుతున్నాయి. ఈబ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో బాగంగా మంగళవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు మమూర వాహనసేవ జరిపించబడింది.ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహదేవి అలంకార మండపంలో మయూర వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి.గ్రామోత్సవంలో ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి,అదికారులు,అర్చకస్వాములు,భక్తులు పెద్ద సంఖ్యాలో పాల్గొన్నారు.

టిటిడి,కాణిపాకం దేవస్థానలా వారిచే పట్టు వస్త్రాలు సమర్పణ : శ్రీశైలమహక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని నాల్గవ రోజున మంగళవారం సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టువస్త్రాలను సమర్పించారు. అ దేవస్థానం ధర్మకర్తల మండలి అద్యక్షులు వారి సతీమణి వై.సర్ణలతారెడ్డి మరియు తిరుమల తిరుపతి దేవస్థానముల జాయింట్ ఈఈ జె.వీరబ్రహ్మం దంపతులు,వేదపండింతులు పాల్గొన్నారు.అదే విధంగా శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానం కాణిపాకం వారిచే పట్టువస్త్రాలను సమర్పించారు.ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు ఎ.మొహన్‌రెడ్డి,కార్యనిర్వహణాదికారి ఎ.వేంకటేశ ఈ పట్టు వస్త్రాలను సమర్పించారు.ఆలయ రాజగోపురం వద్ద పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా టిటిడి,కాణిపాకం దేవస్థానం ఇరు దేవాలయాల అదికారులు ధర్మకర్తల మండలి సభ్యులు,అర్చకస్వాములు,వేదపండితులు మరియు వైదిక సిబ్బంది మేళాతాళాలతో ఆలయం ప్రవేశం చేసి వేదపండింతులు,అర్చకస్వాముల మంత్రోంచ్చరణలతో వస్త్ర సమర్పణను చేశారు.ఈ సమర్పణలో ఇరు దేవస్థానం అదికారులు విడివిడిగా శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేసారు.శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్న దంపతులు,వారితో పాటు మండలి సభ్యులు,అర్చకస్వాములు,వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

కర్నూలు విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః శ్రీకాకుళంలో ఈనెల 25, 26 తేదిల్లో జరుగు ఇప్ప రాష్ట్ర తొమ్మిదవ మహాసభలను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు)జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకప్ప, నగర అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, సురేష్ నాయక్ పిఎల్ జిల్లా కార్యదర్శి రమేష్‌లు పిలుపునిచ్చారు. పట్టణంలోని గోకారి భవన్ నందు రాష్ట్ర మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ నూతన ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా ఐ ఎఫ్ టి యూ 1978లో ఏర్పడినది. ఈ 45 సంవత్సరాల్లో కార్మిక హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలు మినహా బిజెపి ప్రభుత్వానికి పట్టడం లేదు వారి ప్రయోజనాలకనుగుణంగా తన విధానాలు తీసుకుంటుందన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు కార్పొరేట్ ప్రయోజనాల కోసం నాలుగు కోడులుగా ఏర్పాటు చేయడం దూర్మార్గమన్నారు. కార్మికుల కడుపుకొట్టె జిఒనం.21ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏ ప్రిల్ 16,17,18 తేదిల్లో తిరుపతి నగరంలో జరుగు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. గౌడ్, బాబ్జి, రాజు, శివారెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటియజ్ఞాల ఫలం - శివస్వాములకు అన్నదానం

జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో వెలసిన మల్లికార్జున స్వామి మొక్కుబడులు తీర్చుకునేందుకు 40రోజులు కఠోరదీక్షతో నిత్యం ఆలయాలల్లో ప్రత్యేక పూజలు చేస్తూ ఇరుముడితో స్వామి దర్శనార్థం పాదయాత్రతో శివస్వాములు పాదరక్షలు లేకుండా బయలు దేరుతారు. 'అన్నం పరబ్రహ్మస్వరూపం' అన్ననానుడి కలదు. అన్నదానం చేస్తే కోటియజ్ఞాల ఫలం లభిస్తుందనే విశ్వాసంతో పలువురు అన్నదాతలు శివస్వాములకు అన్నదానం చేస్తున్నారు. పాదయాత్రికుల ఓంకార నాధాలతో కర్నూలు-గుంటూరు రహదారి ఒరెత్తిపోతుంది. కర్నాటక , మహారాష్ట్రలతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాల నలుమూల నుంచి పాదయాత్రగా శ్రీశైలం వెళ్తున్న శివస్వాములతోపాటు భక్తులకు సౌకర్యం కోసం సేదా శిబిరాలతోపాటు అడుగడుగున అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూన్నారు. మండలంలోని తర్తూరు క్రాస్ రోడ్డు సమీపంలో , తంగడంచ గ్రామ శివారులో ,జూపాడుబంగ్లాలోని వెంకటేశ్వరస్వామి, ఈశ్వర చెన్నకేశవ స్వామి ఆలయాల వద్ద ప్రత్యేకంగా అన్నదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. అదే విధంగా తర్తూరు, తంగడంచ గ్రామాలలో ప్రజలు విరాళాలు సేకరించి గత 6 ఏళ్ళుగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అన్నదానంతోపాటు వందల కిలోమీటర్ల ప్రయాణం చేసి అనారోగ్యాల బారిన పడినవారికి పారుమంచాల, జూపాడుబంగ్లా ప్రాథమమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది ఉచిత వైద్యసేవలు అందిస్తున్నారు.

విద్యార్థులు ఎన్.సి.సి.యూనిట్లు సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: కళాశాలలో 2023 సంవత్సరం నుండి ఎన్.సి.సి. యూనిట్ ప్రారంభించడం హర్షణీయమని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటనరసయ్య అన్నారు. మంగళవారం ఉన్నత విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు అదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఎన్.సి.సి. ఎంపిక అయిన విద్యార్థులకు విద్య ఉద్యోగవకాశాలు పొందేందుకు అవకాశాలు ఉంటాయని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జవహర్ నాలెడ్జ్ సెంటర్ స్కిల్ హాబ్ ద్వారా విద్యార్థులు చక్కని ఉపాధిని పొంద వచ్చునని ఆయన తెలిపారు. విద్యార్థులు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతస్థాయిలో ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆయన సూచించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్యశిబిరం

నందవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః ప్రజల ఆరోగ్యం కోసమే గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డా.సౌజన్య లత తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో గ్రామ వైసీపీ సీనియర్ నాయకుడు లక్ష్మీకాంతరెడ్డి, గ్రామ సర్పంచ్ మద్దేశ్వరి మొన్న జరిగిన గ్రామసభలో తెలిపిన అదేశాల మేరకు గ్రామంలో భీమలింగేశ్వర దేవాలయంలో వైద్యపరంగా పరీక్షలు నిర్వహించామని ఇస్మాయిల్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రమాంలోని ప్రజలందరు వివిధ రకాలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఉచితంగా గ్రామంలో ప్రతి ఒక్కరికి బిపి, షుగర్, ఈసిజి రక్త సంబంధిత పరీక్షలు వివిధ రకాలుగా ఉచితంగా అందజేశామని తెలిపారు. సుమారు 60 మందికి పరీక్షలు అందించడంతో పాటు అవసరమైన అన్ని మందులను ఉచితంగా పంపిణి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సువర్ణ, ఎఎన్ఎం సుమంజులా, మల్లేశ్వరీ, అశాలు మంజుల, అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి : జిల్లా కలెక్టర్

కర్నూలు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : జగన్నాథగట్టులోని ఐఐఐటిడిఎం భవన సముదాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జగన్నాథగట్టులోని ట్రిపుల్ ఐటీడిఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ (మ్యానుఫ్యాక్చరింగ్)కు అవసరమైన మౌలిక సదుపాయాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీడిఎంకు సంబంధించిన అవసరమైన మౌలిక సదుపాయాలలో భాగంగా ఎన్హెచ్ 40 నుంచి యూనివర్సిటీ వరకు అవసరమైన రహదారి నిర్మాణానికి గాను టెండర్స్ పిలవడం జరిగిందని త్వరలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీ రాజ్ ఎస్ఈ జిల్లా కలెక్టర్ కు వివరించారు. యూనివర్సిటీ కొరకు అవసరమైన 2 ఎల్ఎండి ట్యాంకు త్రాగు నీటి సదుపాయం కోసం ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అదే విధంగా విద్యుత్ కు సంబంధించి హెచ్టి లైన్లు మార్చే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు విస్తీరణ, వీధి దీపాలు, కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గాను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సంబంధిత అధికారులు రూపొందించిన ప్రణాళికను నివేదిక రూపంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ

కదిలిన వలస బండ్లు

- ప్రతి రోజు వలస బాట పడుతున్న వ్యవసాయ కూలీలు

గోనెగండ్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి నాలుగు రోజులుగా వలస బండ్లు కదులుతున్నాయి. మంగళవారం గోనెగండ్ల నుంచి దాదాపు 100 మంది వ్యవసాయ కూలీలు కడపకు బతుకు తెరువు కోసం ఆటలలో బయలు దేరారు. అలాగే గత నాలుగు రోజులగా గంజహళ్ళి, గోనెగండ్ల, ఐరన్‌బండ, వేముగోడు, అగ్రహారం బైలుప్పల గ్రామాల నుంచి హైదరాబాద్, బొంబాయి, గుంటూరు, రంగారెడ్డి, రాజంపేట, కడప జిల్లాలకు వలసులు వెళ్తున్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి దాదాపు ఐదు వేలు మంది వలసలు వెళ్లినట్లు తెలుస్తుంది. గోనెగండ్లకు చెందిన పలువురు గుంటూరు జిల్లాకు వలస వెళ్లారు. రాజంపేట, కడప, ప్రాంతాల్లో పత్తి పొలాల్లో పనులు చేసేందుకు వెళ్లారు. మరికొంత మంది హైదరాబాద్, బింబాయి పట్టణాల్లో సిమెంట్, గృహ నిర్మాణ పనులు చేస్తున్నారు. మండలంలో ఉపాధి కూలీలు 25 వేల మంది ఉన్నారు. అధికారులు ఉపాధి హామీ పనులు కల్పించకపోవడం, అరకోరగా కల్పించిన పనులకు కూలీ గిట్టుబాటు కాక పోవడం, చేసిన పనులకు ఉపాధి హామీ అధికారులు కూలీ డబ్బులు సకాలంలో ఇవ్వకుండా నెలలు గడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

గుంటూరు జిల్లాకు వలస వెళ్లున్న గోనెగండ్ల వాసులు

దీంతో ఉపాధి పనులకు కూలీలు హాజరు కావడం లేదు. ఇప్పటికి ముసలివారు మాత్రం ఇంటి దగ్గర ఉంటున్నారు.

ఒకటో తేదీ జీతం కోసం చట్టబద్ధత కల్పించాలి ; బంగి శ్రీధర్

ఆదోనిటౌన్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త ; ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతం చెల్లింపు జరిగేలా చట్టబద్ధత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బంగి శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోనిలోని ఎల్ఎలోసీ కార్యాలయ ఆవరణలో ఆ సంఘం ఆదోని తాలూకా అధ్యక్షుడు రషీద్ అధ్యక్షతన ఉద్యోగుల చర్చా వేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం డిస్ట్రిక్ట్ అసోసియేట్ ప్రెసిడెంట్ సురేష్, కర్నూలు సిటీ వైస్ ప్రెసిడెంట్ సింగ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నెలవారీగా కష్టపడి జీతం డబ్బులు కోసం ఉద్యోగులు ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందన్నారు. రిటైర్‌మెంట్ అయిన ఉద్యోగికి బెనిఫిట్స్ ఇవ్వకుండా కాలయాపన చేయడంతో చాలామంది నగదు పొందలేక తుది శ్వాస వదిలిన ఘటనలు ఉన్నాయన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఉద్యోగుల జీతభత్యాలు సరిపడే అమౌర్ తీసి ఇతర కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం తమను గుర్తించకపోవడం భావ్యం కాదన్నారు. టార్గెట్‌ల పేరుతో పనులు చేయించుకుంటూ, రెవెన్యూ వసూళ్లు మెరుగుపరుచుకుంటూ, తమతో పని చేయించుకుంటున్న ప్రభుత్వం

జీతం ఇవ్వడంలో మాత్రం అదిగో.. ఇదిగో అంటూ ఎదురుచూసేలా చేస్తుందన్నారు. ఇప్పఇకీ నాలుగు డీఏలు పెండంగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు సుమారుగా 14 వేల కోట్ల రూపాయలు బకాయిలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఐక్య పోరాలకు సన్నద్ధం కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గం లక్ష్మి, వీరేష్, వేణు, నభి, రసూల్, రామకృష్ణ, కృష్ణ, దేవోజీ, ఉద్యోగులు ఉన్నారు.

వాహనాల వేలం ద్వారా రూ.69వేలు ఆదాయం

బేతంచెర్ల, ఫిబ్రవరి14, ప్రభాతవార్త: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ అయిన ద్విచక్రవాహనాల వేలంపాటను మంగళవారం నిర్వహించగా రూ.69వేలు ఆదాయం చేకూరినట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు. నాటుసారా, ఇతర కేసుల్లో పట్టుబడిన 4ద్విచక్ర వాహనాలను వేలంపాటలో వేరు వేరు వ్యక్తులు రూ.69వేలకు దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఈ వేలంపాటలు నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్కాబీటర్ అరెస్ట్

బేతంచెర్ల, ఫిబ్రవరి14, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మట్కా నిర్వహిస్తున్న మధుసూదన్ అనే వ్యక్తిని మంగళవారం అరెస్ట్‌చేసినట్లు ఏఎస్ఐ లింగమయ్య తెలిపారు. గ్రామంలో మట్కా రాస్తున్నాడన్న సమాచారం మేరకు దాడిచేసి మద్దిలేటిస్వామి ఆర్చీ వద్ద అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి రూ.9850ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. అతని పై కేసు నమోదుచేసి డోన్ కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

ఘనంగా దామోదర సంజీవయ్య జయంతి వేడుకలు

సిబెళగల్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త: సిబెళగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్వర్గీయ దామోదర సంజీవయ్య 102వ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో ఏ.సి.రాముడు దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చిన్నవయస్సులోనే ముఖ్యమంత్రి కావడంతోపాటు ఉన్నత పదవులను అధిరోహించారన్నారు. దేశంలో 38సంవత్సరాల చిన్నవయస్సులోనే ముఖ్యమంత్రి పదవి చేపట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అదే విధంగా దేశంలో మొట్టమొదటి దళిత ఏఐసీసీ ప్రెసిడెంట్‌గా పనిచేసి తన రాజకీయ జీవితం నిరాండంబరంగా, నిజాయితీగా సేవ కోసం పాటుపడినటువంటి మహోన్నతమైన వ్యక్తి దామోదరం సంజీవయ్య అని ఆయన సేవలను కొనియాడారు. ప్రస్తుత రాజకీయ నాయకులు ఆయనన ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ సందీప్, సూపరిటెండెంట్ పుల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ జయప్రకాష్, రికార్డు అసిస్టెంట్ ఉదయ్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల, ఫిబ్రవరి14, ప్రభాతవార్త: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని 4వ సచివాలయం నందు మాలమహానాడు, సీపీఐ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన నాయకులు మాట్లాడుతూ భారతదేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దామోదరం సంజీవయ్య ఎన్నో చిరస్మరణీయ సేవలను అందించారన్నారు. ఆయన హయాంలోనే దళితులకు 6లక్షల ఎకరాల బంజరు భూమిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. దామోదర సంజీవయ్య 1962లో జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు కార్మిక శాఖ మంత్రిగా, రెండుసార్లు ఏఐసీసీ అధ్యక్షులుగా పనిచేశారన్నారు. పేద ప్రజలకు దామోదర సంజీవయ్య చేసిన సేవలు అనిర్వచనీయమని వారు కొనియాడారు. వృద్ధులకు పెన్షన్ పథకం అమలుచేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు బొల్లి మద్దిలేటి, సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు యన్నా జార్జి, దాసరి పెరుమాళ్, రమేష్‌బాబు, మండల నాయకులు ఫాతిమాశేఖర్, వై.సుబ్బరాయుడు, భాస్కర్, సునీల్, బెల ్లం శ్రీను, సచివాలయ తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిటౌన్, ఫిబ్రవరి14, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలో సంజీవయ్య కాలనీలో మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దామోదర సంజీవయ్య 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలమహానాడు అధ్యక్షులు మహానంది, శీన, భరత్, రాజ్‌కుమార్‌లు దామోదర్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు దామోదర్ సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇళ్ల పట్టాలు, పొలాలు, ఇళ్ల స్థలాలు పంచిపెట్టి ఆదుకున్నాడన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానంలోనే అడుగులు వేస్తూ నిరుపేదలకు ఆ రోజుల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిజాయితీపరుడుగా ప్రజల్లో ఉంటూ సొంత ఇల్లు కూడా లేనటువంటి ఆదర్శమైన వ్యక్తిగా దామోదర్ సంజీవయ్య నిలిచారన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు.

వెల్దుర్తిలో అమరులైన జవాన్లకు ఘన నివాళులు

–ప్రజాప్రతినిధులు, పోలీసులు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు క్రొవ్వొత్తులతో నివాళి

వెల్దుర్తి, ఫిబ్రవరి14, ప్రభా తవార్త : వెల్దుర్తి పట్టణంలో మంగళవారం పూల్వామా దాడిలో ప్రాణాలర్పించిన అమ ర జవాన్లకు ప్రజాప్రతినిధు లు, పోలీసులు, ప్రజాసంఘా లు, పాత్రికేయులు ఘన నివాళులు అర్పించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి క్రొవ్వొతులు వెలిగించుకొని ర్యాలీగా పాతబస్టాండ్ చేరుకొని తెలుగుతల్లి సర్కిల్ వద్ద జవాన్లకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుటుంబసభ్యులతో సంతోషంగా గడిపి దేశరక్షణ కోసం ఆనందంగా విధులకు వెళ్తున్న సమయంలో ముష్కర మూకలు ఆత్మాహుతి దాడికి తెగబడి 40 మంది జవాన్లను పొట్టన బెట్టుకున్నారన్నారు. సరిగ్గా నాలుగేళ్ల కిందట జరిగిన ఆ ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడిందన్నారు. దీంతో భారత జవాన్లు శత్రుదేశం పాక్ ఉగ్రమూకల భరతం పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, ఏఎస్సై శివరామిరెడ్డి, పత్తికొండ వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్, ఏపి ఎమ్మార్పీఎస్ నాయకులు నవీన్, ప్రశాంత్‌బాబు, పాత్రికేయులు చంద్రశేఖర్‌రావు, రాజశేఖర్, చిన్న, వాలంటీర్లు, యువత హఫీజ్, ఫరీద్, జాకీర్, హెచ్ఆర్‌సి జిల్లానాయకులు ప్రకాష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

––అమరజవాన్ల ప్రాణత్యాగం మరువలేం–పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

పూల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీరజవాన్ల ప్రాణత్యాగం మరువలేమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రభాతవార్తతో ఫోన్‌లో మాట్లాడుతూ ఫిబ్రవరి 14 భారతదేశ చరిత్రలో చీకటి రోజు అన్నారు. 4 సంవత్సరాలు క్రితం ఈ రోజునే భారత భద్రతా బలగాలపై ఉగ్రవాదులు అత్యంత ఘోరమైన దాడులకు పాల్పడ్డారన్నారు. ఈ దాడుల్లో 40 మంది సిఆర్పీఎఫ్ జవాన్లు దేశరక్షణలో అమరులయ్యారన్నారు. భారత్ ప్రతీకారంగా పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి వందలాది మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిందన్నారు. ప్రతి ఒక్కరు వీరజవార్ల త్యాగాలను మరువ కుండా వారికి నివాళులు అర్పిస్తూ స్మరించుకోవాలన్నారు.

మండల సర్వసభ్య సమావేశం....

- సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకు

- సింగిల్‌విండో చైర్మన్ ఆగ్రహం

మిడుతూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త ;

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద జరిగే పనులకు సంబంధించిన వివరాల సమాచారం ఇవ్వడానికి సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ సర్పంచులకు సమాచారం ఇవ్వాలని కోరినా ఇంతవరకు ఇవ్వలేదని ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తీవ్రస్థాయిలో స్పందిస్తూ విధులు బాధ్యతగా నిర్వహించాలని సర్పంచులకు ఉపాధిహామీ పథకం కింద జరిగే పనుల వివరాలు ఇవ్వడానికి ఇబ్బంది ఏముందని ప్రశ్నించారు.. పద్ధతి మార్చుకోకపోతే ఇష్టముంటే పనిచేయాలి లేదంటే మానుకోవాలి కానీ ఇలా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు తలెత్తితే చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ హెచ్చరించారు. అలాగే జలకనూరు సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి పైపుల లీకేజీలకు సంబంధించిన నిధులు ఇవ్వాలని కోరగా, వాఇకి ప్రత్యేక నిధులు ఉండవని సంబంధిత అధికారి బదులిచ్చాడు. ఇలా అయితే తాము గుడు గీయించుకోవాల్సి దేనంటూ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, ఏఓ పీరునాయక్, డీటీ రమణమ్మ, ఏఎస్ఐ సుబ్బయ్య, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

- ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై తప్పుడు విధానాలు

నంద్యాల విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై గత నాలుగు సంవత్సరాలుగా అనుసరిస్తున్న అశాస్త్రీయ విధానాలైన నూతన జాతీయ విద్యావిధానం, ప్రమోషన్లు, బదిలీలు, పని సర్దుబాటు, యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని సపమయం వచ్చినప్పుడు మా తడాఖా ఏదో చూపుతామంటూ ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల జిల్లాలో కెజిబివిలు, మోడల్‌స్కూల్, జడ్పీ హైస్కూళ్ళను సందర్శించి ఉపాధ్యాయులు ఇచ్చిన వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం ఎస్టీయు భవన్‌లో జిల్లా రాష్ట్రసహాధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాం బేగ్, మౌలాలి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులపై రోజు రోజుకు పనిభారం పెంచుతున్నారు. 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి ప్రాథమిక, మాధ్యమిక విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. కరోనాతో మరణించిన ఉపాధ్యాయుల స్థానంలోను, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల స్థానంలో నూతనంగా ఒక్క పోస్టుకు కూడ భర్తీ చేయలేదని పేర్కొన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. డిఎస్సీ ద్వారా ఖాళీలను భర్తీచేయాలని, కరువు భత్యం, పిఆర్సీ అరియర్స్ సరెండర్ లీవ్ ఎప్పుడు చెల్లిస్తారో, సిపిఎస్ ఎప్పుడు రద్దు చేస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతినెల 1వ తేది జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటనీ ప్రశ్నించారు. కార్య క్రమంలో లక్ష్మణ్, దేవేందర్, ప్రసాద్, మద్దిలేటి, సుబ ్బరాయుడు, తిరుపతయ్య, ఎల్ సుబ్బయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు స్వస్థిపలకండి

బండిఆత్మకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః రాష్ట్రంలో కొనసాగుతున్న వైసీపీ అరాచక పాలనకు స్వస్థిపలకాలని మండలంలోని టిడిపి నాయకులు అన్నారు. లింగాపురం గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల పాలిట ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ పనితీరు వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనతీరుపై ఇదేం ఖర్మ రాష్ట్రానికి పేరుతో ముద్రించిన కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీని ఎన్నుకునేందుకు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ప్రజలు ఎదురుచుస్తున్నారని మండల టిడిపి నాయకులు అన్నారు. కార్యక్రమంలో షెక్ బాబు అధ్వర్యంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్‌రెడ్డి, మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, పాల సుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కలాం, సుధాకర్, మెకానిక్ బాష తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం సెంటర్‌లో ఉన్న పేద, బడుగు, బలహీనవర్గాల అశాజో్యతి అయిన భారత రాజ్యాంగ నిర్మాత, భారత అవార్డు గ్రహీత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్టార్ సొసైటి అధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్‌కు పూలమాలు వేయడం జరిగింది. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చిన మహానుభావుడు డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నప్పటికి ఇంకా కుల వివక్షత, అంటరానితనం పోలేదడానికి ప్రధాన కారణం ఈసంఘటనే అన్నారు. ఈకార్యక్రమంలో స్టార్ సొసైటి సెక్రెటరీ సుబ్బరాయుడు, దళిత గిరిజన మహిళా నాయకురాలు వై రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

దామోదర సంజీవయ్య సేవలు ఎనలేనివి

:– మాలమహానాడు జిల్లా అధ్యక్షులు జి మహానంది

ఆలూరు రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : దామోదర సంజీవయ్య సేవలు ఎనలేనివని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు జి మహానంది, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్రి బసప్పలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కమ్మరచేడు గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో దామోదర సంజీవయ్య 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలూరు ఎంపిపి రంగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా దామోదర సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు దామోదర సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇళ్ల పట్టాలు, పొలం, ఇళ్ల స్థలాలు పంచిపెట్టిన మొట్టమొదటి వ్యక్తి అన్నారు. అలాగే వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని మొట్టమొదటిగా గ్రహించి పంపిణీ చేసిన మొదటి వ్యక్తి సంజీవయ్య అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానంలోనే అడుగులు వేస్తూ నిరుపేదలకు ఆ రోజుల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిజాయితీ పరుడుగా ప్రజల్లో ఉంటూ సొంత ఇల్లు కూడా లేనటువంటి ఆదర్శమైన వ్యక్తి అని కొనియాడారు. ప్రతిఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వీరేష్, బసాపురం వీరన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దొంగే దొంగ..దొంగ..అన్నట్లుంది..మీ వ్యవహారం..!

పత్తికొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : వైసిపి వ్యవహారం..దొంగే దొంగ..దొంగ..అన్నట్లుంది..అని టిడిపి రాష్ట్ర బిసి సెల్ నాయకులు పాలేగర్ రామానాయుడు అన్నారు. రెండ్రోజుల క్రితం పట్టుబడిన మద్యం కేసులో నలుగురు నింధితులు ఒక బొలోరో పికప్ కారును పట్టుకోవడం జరిగింది. అది ఒక ప్రముఖ చానల్ వాళ్లు ప్రసారం చేస్తూ అందులో ఇంకా కొంతమంది ఉన్నారు వారు వైసిపి పార్టీకి చెందిన వారు ఉన్నారని విడిచిపెట్టి ఉండొచ్చని ప్రసారం చేశారు. దానికి ఇక్కడున్న వైసిపి నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి ఇది టిడిపి వాళ్ల కుట్ర వారే మా మీద బురద జల్లుతున్నారని మాకు ఏ విధమైన సంబంధం లేదని మాట్లాడారు. అందుకు సమాధానంగా మంగళవారం పాలేగర్ రామానాయుడు మాట్లాడుతూ నేనుఒక్కటే చెప్పదలిచాను పత్తికొండ నియోజకవర్గంలో ఎవరి ప్రోద్బలంతో లిక్కర్ అమ్ముతున్నారో ప్రజలందరికి తెలుసునన్నారు. ఇక్కడే టౌన్‌లో హోసూరు రస్తాలో ఎమ్మెల్యేచే ప్రారంభించబడ్డ మిరపకాయ్ దాబా, గుత్తి రస్తాలో లలిత దాబాలో అన్నిరకాల మద్యం అమ్ముతున్నారా..లేదా..?నిన్న ప్రెస్‌మీట్‌లో ఉన్న ఒక నాయకుడు కుమారుడు గతంలో కర్నూలు నందు తెలంగాణ మద్యం తెస్తూ పట్టుబడి కేసు నమోదు అయ్యి వారి వాహనం సీజ్ చేసిన మాట వాస్తవం కాదా..అని దీన్ని బట్టి తెలుస్తుంది దొంగే దొంగ దొంగ అన్నట్లుంది మీ వ్యవహారం అని ఎద్దేవ చేశారు.

శనగల విక్రయ కేంద్రాలను సద్వినియోగము చేసుకోండి : ఎఓ నిరంజన్

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : రైతులను గిట్టుబాటు దర కల్పించి పండించిన పంటను ప్రభుత్వమో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగము చేసుకోవాలని ఎఓ నిరంజన్ చెప్పారు. మంగలవారము తన కార్యాలయంలో ఎఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్‌బికెల ద్వారా రైతులు పండించిన శనగ పంటను విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. పంటకు మద్దత్తు క్వింటాలుకు రూ 5335గా నిర్ణయించిందని చెప్పారు. ఈ ధరతో శనగనలు అమ్మె రైతులు తమ అదారు కార్డును తీసుకుని అర్‌బికెల్లో రిజిస్టేషన్ చేయించుకోవాలని చెప్పారు. ఈ రిజిస్టేషన్ ప్రక్రియకు రైతులు తప్పని సరిగా ఈకేఈవై కంప్లీట్ చేయించుకుని ఉండాలని చెప్పారు. కోవెలకుంట్ల మండలంలోని అన్ని అర్‌ఎబికెల్లో ఈక్రాప్ బుక్కింగ్ ఈకెఈవై ప్రక్రియ జరుగుతుందని చెప్పారు. కావున రైతులు ఈకెఈవై కంప్లీట్ చేసుకుని కొనుగోలుకు రిజిస్టేషన్ చేసుకోవాలని చెప్పారు.

పోలింగ్‌బూత్ తనిఖీ

హొళగుంద, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ బూత్‌లను తహశీల్దార్ హుస్సేన్‌సాబ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా..లేదా..అని తనిఖీ చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజు నాటికి పోలింగ్ బూత్‌లో తాగునీరు, విద్యుత్, మిషన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. మండలంలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 527 ఉండగా ఇందులో మహిళలు 72మంది, పురుషులు 455మంది ఉన్నారు. టీచర్లు మొత్తం 6మంది ఉండగా ఇందులో పురుషులు ఐదు మంది, స్త్రీలు ఒకరు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దినోజ్‌కుమార్, సర్వేయర్ శ్రీనివాసులు, విఆర్ఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వన్నూర్ వలి స్వామి ఉరుసు

దేవనకొండ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని కరివేముల గ్రామంలో శ్రీ వన్నూర్‌వలి స్వామి ఉరుసు ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఉదయాన్నే గ్రామంలో పురవీధుల గుండా స్వామి వారి గుర్రాన్ని ఊరేగించారు. ఉరుసు ఉత్సవాలకు రాష్ట్ర ఉపాధి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు హాజరై దర్గాను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రంగమ్మ, వైసిపి నాయకులు ఎలకె శ్రీనివాసులు, వీరేష్‌లు వారికి ఘనస్వాగతం పలికి స్వామి వారి దర్గా దగ్గర పూజలు చేయించారు. ఉత్సవాలను తిలకించడానికి వివిధ గ్రామాల నుండి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి కానుకలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసిపి నాయకులు దివాకర్ నాయుడు, నారాయణరెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి, బిట్టెం నాగేష్, రామచంద్ర, రాజన్న, రామాంజనేయులు, జికె జయరాం పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు వెంటనే చెల్లించాలి

చిప్పగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రీన్ అంబాసిడర్స్(పారిశుద్ధ్య కార్మికులు)జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె

ఎంపీపీ సమక్షంలో
గోనెసంచుల పంచాయతీ
- ఏ తప్పు చేయకపోతే పంచండి ; సర్పంచ్ ఆలెంజ్
వార్తా ప్రభావం

ఎంపీపీ సమక్షంలో గోనెసంచుల పంచాయతీ

మిడుతూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త ; రైతులకు పంపిణీ చేయాల్సిన గోనెసంచుల గోల్‌మాల్ వ్యవహారం ముదిరిపాకానపడి పంచాయతీ మండల అధ్యక్షురాలు వద్దకు చేరగా, గోనెసంచుల వ్యవహారంలో నాకు ఎలాంటి ప్రమాదం లేదని ఏపీఎం కల్పలత చెప్పగా, ఏ తప్పు చేయకపోతే వెంటనే గోనెసంచులు రైతులకు పంపిణీ చేయండి అని తలవడిపి సర్పంచ్ వెంకటేశ్వర్లు ఛాలెంజ్ విసిరాడు. సోమవారం వార్తా దినపత్రికలో .... గోనె సంచుల గోల్‌మాల్... గూడుపుఠాని అనే వార్తా కథనం ప్రచురితమయ్యింది. దీంతో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, ఏపీఎం కల్పలత, సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డి, తలముడిపి సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల అభివృద్ధి కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం కల్పలత మాట్లాడుతూఊ గోనెసంచుల వ్యవహారంలో నాకు ఎలాంటి సంబంధం లేదు, సంచులు సక్రమంగా పంపిణీ జరిగాయన్నారు. అలా అయితే ఏ తప్పు చేయనప్పుడు గోనెసంచులు తలముడిపి గ్రామంలో దండోరా పంపిణీ చేయవచ్చు కదా అంటూ సర్పంచ్ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. దండోరా ఎందు రైతులకు పంపిణీ చేయడం అని ఏపీఎం చెప్పగా ఇది పద్ధతి కాదంటూ సర్పంచ్ అన్నారు. అలాగే మిగిలిన గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందని సర్పంచ్ అన్నారు. తము సంబంధించిన గ్రామాల్లో గోనెసంచుల పంపిణీ చేయాలంటే ఆయా గ్రామాల్లో విచారణ చేయాలని మూడు రోజుల వ్యవధిలో అవసరమని ఏపీఎం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఒకేసారి గోనెసంచులు పంపిణీ చేయాల్సిన అవసరం ఉందని, లేదంటే రైతుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుందని, కాబట్టి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీఎంకు సూచించారు.

అంబేద్కర్ విగ్రహంపై పాక్షికంగా దాడి
- దాడికి పాల్పడింది బిక్షాటకుడిగా గుర్తింపు
-ప్రజాసంఘాలు పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు
- నిందితుని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు

ఫోటోః 14 ఎన్‌డిఎల్ 19 ఘటన స్థలంలో జిల్లా ఎస్పీ, సిఐ నరసింహులు

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః రాజ్యాంగ శాసన కర్త డా.బిఆర్ అంబేద్కర్ బొమ్మలసత్రం కూడలిలో వున్న విగ్రహాన్ని గుర్తుతెలియని అగంతకులు ధ్వంసానికి పాల్పడ్డారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలంటూ వివిధ ప్రజాసంఘాలు, ఎమ్మార్పీఎస్ పెద్దఎత్తున నిరసనలు చేశారు. అనంతరం మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్పీ రఘువీర్‌రెడ్డి, త్రీటౌన్ సిఐ నరసింహులు, ఎస్ఐలు కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఘటన ఎలా జరిగిందని పరిశీలించారు. అనంతరం ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ బొమ్మలసత్రం ఫ్లైఓవర్ బ్రిడ్జికింద గల అంబేద్కర్ వి గ్రహం కుతిచేతి చూపుడు వేలు, ముక్కు, కళ్ళను చెక్కి పాక్షికంగా డ్యామేజికి పాల్పడ్డారని తెలిపారు. ప్రజాసంఘాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు వేగవంతంగా భాగంగా సిసి కెమెరాలు, చుట్టుపక్కల ప్రజలను విచారించగా మానసిక పరిస్థితి సరిగా లేని ఓ బిక్షాటకుడిగా గుర్తించినట్లు తెలిపారు. సుమారు 50 సంవత్సరాలు వయసు ఉండి తెలుగురంగు అప్‌సర్టు పెద్ద పెద్ద గళ్ళలు గల లుంగి, పెద్ద గడ్డంతో ఉన్న వ్యక్తి సంఘటనకు బాధ్యులుగా గుర్తించినట్లు తెలిపారు. నిందితుని కోసం ప్రత్యేక బృందాలతో వెతుకుతున్నట్లు తెలిపారు.

జగనాసుర రక్తచరిత్ర వాల్‌పోస్టర్ విడుదల

ఆదోని,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం నందు వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు సంబంధించిన 'జగనాసుర రక్తచరిత్ర' వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా భూపాల్‌చౌదరి మాట్లాడుతూ గొడ్డలి వేటును గుండెపోటుగా విజయసాయిరెడ్డి చేత చెప్పించారని అవినాష్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో హత్య ఆనవాళ్లు చెరిపి వేశారన్నారు. వివేకాది హత్య అని తేటతెల్లమైన తరువాత నారాసుర రక్తచరిత్ర అని సాక్షి పత్రికలో తాటికాయంత అక్షరాలతో ప్రముఖంగా ప్రచురించారని నేరాలు,భారీ కుంభకోణాలు చేసి వాటిని ఎదుటి వారికి అంటగట్టడం జగన్‌రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. వివేకా హత్యానంతరం వేకువజామున 3గంటలకు భారతిరెడ్డి పిఏ నవీన్‌కు అవినాష్‌రెడ్డి ఎందుకు ఫోన్ చేశారని నవీన్ ఫోన్ నుండి భారతిరెడ్డి ఆ సమయంలో అవినాష్‌రెడ్డితో ఏం మాట్లాడారు..?కాల్ డేటా ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించారు. వివేకా హత్య కేసులో ఎర్ర గంగిరెడ్డికి సిఎం అయిన నెలరోజుల్లోనే బెయిల్ ఎందుకు వచ్చిందని..ఎర్ర గంగిరెడ్డిపై రాష్ట్ర పోలీసులు ఎందుకు చార్జ్‌షీట్ వేయలేదని..డి శివశంకర్‌రెడ్డి,ఎర్ర గంగిరెడ్డిలకు ఉన్నత న్యాయస్థానాలలో అతి ఖరీదైన న్యాయవాదులకు ఎవరు కోట్లలో ఫీజులు చెల్లిస్తున్నారన్నారు. నాయకులు బసవరాజు,వెంకటేష్,మహ మ్మద్,అయ్యన్న, రామాంజి,ఐసి రామకృష్ణ,మల్లికార్జున, ప్రతాప్‌రెడ్డి,నాగరాజు,సోము,రవి, జగదీష్,వీరేష్,నాగప్ప,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది
- మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా

నంద్యాల విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః నంద్యాల పట్టణంతో పాటు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి ఆర్టీసి చార్జీలు, గ్యాస్, పెట్రోల్, డీజిలు ధరలు పెంచి పావులా ఇచ్చి రూపాయ తీసుకుంటున్న జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపే రోజు దగ్గరలో ఉందని మాజీమంత్రి, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం 35వ వార్డులో సలీం నగర్‌లో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. మున్సిపల్‌కార్యాలయం ఎదురుగా ఉన్న సలీం నగర్‌లో సమస్యలు అధికంగా ఉన్నాయని అధికారులు ప్రజాప్రతనిధులు పట్టించుకోవడం లేదని వాపోయారు. బొమ్మలసత్రం ప్రాంతంలో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయడాన్ని వీరు ఖండించారు. ధ్వంసం చేసిన వారిని శిక్షించాలని, అంబేద్కర్ నూతన విగ్రహాన్ని పట్టణంలోని ప్రధాన కూడళ్లో ఏర్పాటు చేయాలని వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి గోవిందనాయుడు, మాబు వలి, వార్డు ఇన్‌చార్జీ నూర్‌బాష, సుబ్బరాయుడు, సర్దార్, నసీరా బేగం, ఖలీల్ అహమ్మద్, మాబువలి, మస్తాన్, సురేష్, అప్జల్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూతబడ్డ ప్రభుత్వ కార్యాలయాలు
- పశువులకు అందని వైద్యం-ఆఫీసుల చుట్టూ తిరిగి అలసిపోతున్న ప్రజలు

మద్దికెర,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు మూతబడ్డాయి. ఏపి గృహ నిర్మాణ సంస్థను ప్రభాతవార్త మంగళవారం సందర్శించగా కార్యాలయానికి అనే పనులపై వివిధ గ్రామాల నుండి పనులు వదులుకుని వచ్చిన ప్రజలు కార్యాలయానికి 11.30గంటలకే తాళం వేయడంతో వెనుతిరిగిపోవడం జరిగింది. ఈ విషయమై హౌసింగ్ ఏఈని వివరణ కోరగా మండల పరిషత్‌లో మీటింగ్ ఉండటం వల్ల తాళం వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పశువైద్యాశాలలో 12గంటలకే తాళం వేయడంతో పశువుల వైద్యం కోసం వచ్చిన పశువులు,ప్రజలు నిరీక్షించడం జరిగింది. గతంలో ఎన్నోసార్లు ఈ వైద్యశాలకి తాళాలు వేసిన సంఘటనలు ఉన్నాయని ప్రజలు వాపోయారు.

విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి
- కన్నీరు మున్నీరైన తల్లిదండ్రులు - కేసు నమోదు చేసిన పోలీసులు

రచ్చుమర్రి(మంత్రాలయం),ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో మంగళవారం విషాదం చోటు చేసుకుంది.విద్యుత్ షాక్‌తో ఓ విద్యార్థి మృతి చెందడంతో తల్లి దండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.వివరాల మేరకు గ్రామానికి చెందిన తిప్పన్నాచారి,చిట్టెమ్మల రెండవ కుమారుడు ఈశ్వర్(11) గ్రామంలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్నాడు.తన పుస్తకాలను ఇంటిలో ఉన్న కూలర్ సమీపంలో ఉంచేవాడు.యధావిధిగానే పాఠశాలకు వెళ్ళడానికి పుస్తకాలు తీసుకోవడానికి కూలర్ వద్దకు వెళ్ళాడు.అయితే కూలర్‌కు ఉన్న విద్యుత్ వైరు విద్యార్థికి తాకడంతో విద్యార్థి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.కుటుంబ సభ్యులు గమనించేలోపు మృతి చెందినట్లు పేర్కొన్నారు.పాఠశాలకు వెళ్ళి చక్కగా చదువుకొని మంచి ఉన్నతస్థానంలో కొడుకును చూసుకోవాలన్న తల్లిదండ్రుల ఆశలను నీరుగారుస్తూ విద్యుత్ షాక్‌తో కుమారుడు మృతి చెందడంతో విద్యార్థి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపి ంచారు.మాధవరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీమఠానికి రూ.2 లక్షలు విరాళం

మంత్రాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఓ భక్తుడు రూ.2 లక్షలు విరాళం అందించినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు పట్టణానికి చెందిన పరిమళ,పి.రావు అనే భక్తుడు శ్రీమఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన కార్యక్రమానికి ఈ విరాళం అందించినట్లు పేర్కొన్నారు.వీరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థులు ఫల,పుష్ప మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.

విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధం
-రూ.70,000 ఆస్థినష్టం - ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు

సూగూరు(మంత్రాలయం),ఫిబ్రవరి 14,ప్రభాతవార్త: నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.వివరాల మేరకు గ్రామానికి చెందిన ముల్లా ఘనిసాబ్ అనే రైతు సుమారు 3 ట్రాక్టర్ల వరిగడ్డి,ఒక ట్రాక్టర్ పొట్టు పశువులకు పశుగ్రాసం నిమిత్తం కొనుగోలు చేసి గడ్డివాముగా వేశాడు.అయితే గడ్డివాము పక్కలోనే విద్యుత్ హైటెన్షన్ లైన్ ఉండడంతో విద్యుత్ షాక్‌తో గడ్డివాముకు నిప్పు అంటుకుంది.గ్రామస్తులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించినా సకాలంలో రాకపోవడంతో గడ్డివాము పూర్తిగా కాలి బూడిదయ్యిది.సుమారు రూ.70,000 పశుగ్రాసం అగ్నికి ఆహుతైనట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.రైతుకు ప్రభుత్వం పశుగ్రాసం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

మండలంలో సంచరిస్తున్న మోసగాళ్లు...
- మోసగాళ్ల మాయమాటలను నమ్మి మోసపోతున్న అమాయక ప్రజలు

కౌతాళం, ఫిబ్రవరి14, ప్రభాతవార్త ; అంతా చెబుతాను.... ఉన్నది ఉన్నట్లు చెబుతాను..... లేనిది చెప్తాను అంటూ ప్రజలను మోసం చేస్తున్న మాయగాళ్లు కౌతాళం మండలంలో సంచరిస్తున్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి సొమ్మును కాజేసిన ఓ మాయగాడి ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలకేంద్రమైన కౌతాళంలో సోమవారం మాయగాడు భిక్షాటనకు ఇళ్ల వద్దకు వచ్చి భిక్షం కోరగా ఓ మహిళ భిక్షం వేసింది. సదరు మహిళకు మాయమాటలు చెప్పి మీ చనిపోయిన అత్త ఈ కాగితంపై చూపిస్తానని ప్రలోభపెట్టి ఆమెకు మాయమాటలు చెప్పి ఆమె ద్వారా రూ.9 వేలు నగదును అపహరించాడు. అలాగే అదే మోసానికి మరో ఆర్ఎంపీ డాక్టర్ బలయ్యాడు. సదరు ఆర్ఎంపీ వద్దకు భిక్షగాడు వచ్చి భిక్షం కోరగా, అతని మాటలు మాయగారడీకి మోసపోయి కొంత సొమ్మును ఇచ్చి మోసపోయాడు. ఇలా కౌతాళం మండలంలో మాయగాళ్ల మోసాలకు అమాయక ప్రజలు మోసపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మోసపోకుండా చూసేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఏపీ టూరిస్టు పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ

మహానంది, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః మహానంది క్షేత్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహానంది టూరిస్టు పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. నూతనంగా మహానందిలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టూరిస్టు పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ ప్రధానం నంద్యాల జిల్లాలో ఉన్న ప్రముఖ శైవ క్షేత్రాల్లో శ్రీశైలం, మహానంది, అహోబిలం పర్యాటక ప్రదేశాలుగా ఉన్నాయని ఈపర్యాటక ప్రదేశాలు, అధ్యాత్మిక కేంద్రాల్లో ప్రతిరోజు భక్తులు, పర్యాటకులు సందర్శించడం వారంతంలో ఎక్కువ మంది రావడం జరుగుతుందని వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సి ఉన్నా టూరిస్టు పోలీసులు అందిస్తారని తెలిపారు. దైవదర్శనానికి వచ్చిన భక్తులకు, పర్యాటకులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట భద్రత కల్పించడం టూరిస్టు పోలీస్‌స్టేషన్‌లు తీసుకుంటాయన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట నేరాల నియంత్రణ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. దేవాదాయశాఖ, పోలీస్‌శాఖ సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తోడ్పడుతుందని 24/7 నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. ఈస్టేషన్‌లో ఒక ఎఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు నిరంతరం భక్తులకు అందుబాటులో ఉంటారని పర్యాటకులు ఏ అవసరం వచ్చినా తెలిపాలన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, రూరల్ సిఐ రవీంద్ర, ఎస్ఐ నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మానందీశ్వరస్వామివారి అహ్వానానికి బయలుదేరిన మహానందీశ్వరుడు

మహానంది, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పర్వదినం సందర్భంగా జరిగే పార్వతీ పరమేశ్వర కళ్యాణానికి కళ్యాణ పెద్దను అహ్వానించేందుకు స్వామివార్లు బయలుదేరి వెళ్లారు. మంగళవారం అలంకారమండపంలో స్వామివార్లను పల్లకీలో ఆశీనులు గావించి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. అనంతరం ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మామహేశ్వర్‌రెడ్డి వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర్‌శర్మ అధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. స్వామివారి పల్లకి ఉత్సవం నంద్యాలకు బయలుదేరి వెళ్లారు. బ్రహ్మానందిశ్వరస్వామివార్లతో కలిసి బుధవారం మహానందికి చేరుకుంటారని వేదపండితులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఇఓ మధు, ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున, కూరగాయాల నిత్యాన్నదాన లక్కబోయిన ప్రసాద్, టెంపుల్ సూపరింటెండెంట్‌లు వెంకటేశ్వర్లు, శశిధర్‌రెడ్డి తదితరులున్నారు.

క్యాన్సర్ అనే జబ్బును ఓడించడానికి సైక్లింగ్ ర్యాలీ
-జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వెంకటరమణ

నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః క్యాన్సర్ అనే మహామ్మారీ వ్యాధిని నేడు అధునిక వైద్యం ద్వారా నివారించుకోవచ్చని దీని వల్ల పూర్తిగా నయం అయ్యే అవకాశాలున్నాయని డిఎంఅండ్‌హెచ్ఓ డా.వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా సర్వోన్నత అధికారి అదేశాల మేరకు అజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో సైక్లింగ్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు, రోగులకు అవగాహన కల్పించారు. ఈసైక్లింగ్ వల్ల కలుగు లాభాల గురించి ప్రజలకు ఆరోగ్యకరమైన శారీరక బరువు, ఒత్తిడిని తగ్గించడానికి, రక్తపోటు నియంత్రించడానికి ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండడానికి మరిముఖ్యంగా క్యాన్సర్ అనే జబ్బును ఓడించడానికి సహాయపడుతుందని ప్రతిఒక్కర ఆరోగ్యసూత్రాలతో పాటు నియమాలు పాటించినా జబ్బులు దూరమయ్యే అవకాశాలున్నాయని ప్రభుత్వం ఇప్పటికే ప్రజల కోసం వైద్యశాఖ సిబ్బందితో ఇంటింటా డాక్టరు పథకాన్ని ఏర్పాటు చేసి అందరికి వైద్యసేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి తక్కువగా ఉన్న సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు షోకాజ్ నోటీసులు
-జిల్లాలో 10,464 ఇళ్ళల్లో కేవలం 1907 పూర్తి అయ్యాయి...ఇలా అయితే ఎలా?-జిల్లా కలెక్టరు

నంద్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః నిరుపేదలందరికి ఇళ్ళ పథకం కింద జగనన్న లేఅవుట్‌లో ఉగాది నాటికి కేటాయించిన ఇళ్ళల్లో 10,464 ఇళ్ళ నిర్మాణ లక్ష్యాన్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్ళ నిర్మాణాలు పూర్తిచేయాలని, గృహ ప్రవేశాలు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఇప్పటి వరకు కేవలం 1907 గృహాలు మాత్రమే పూర్తి అయ్యాయని మిగిలిన గృహాలను పూర్తి చేసేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని అదేశించారు. స్టేజ్ కన్వర్షన్, బిల్లుల అప్లోడ్ తదితర అంశాలపై సచివాలయాల వారిగా లక్ష్యాలు కేటాయించి సిబ్బందికి వాలంటీర్లకు బాధ్యతలు అప్పగించి ప్రతిరోజు ఫాలోఅప్ చేయాలని సూచించారు. ప్రగతి తక్కువగా చూపిన సచివాలయ సిబ్బందికి, ఇంజనీరింగ్ అసిస్టెంటులకు మూడు పర్యాయాలు షోకాజ్ నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు నిమిత్తం ఫైల్ అధికారులకు పంపాలని జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డిని అదేశించారు. ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తే ఇంజనీరింగ్ అసిసెంట్లు, హౌసింగ్ అధికారుల నిర్లక్ష్య దోరణి వీడుతారని పేర్కొన్నారు. బనగానపల్లె, మహానంది, ఉయ్యలవాడ, కొలిమిగుండ్ల మండలాల్లో డిఆర్‌డిఎ ద్వారా రుణాలు మంజూరు శాతం తక్కువగా ఉందని ఎపిఎంల ద్వారా రుణాలు మంజూరు చేయించి గృహాలు నిర్మించుకునేందుకు ప్రొత్సహించాలని డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డిని కలెక్టరు అదేశించారు. ఉపాధి హామి పథకంలో ఎపిఎం, ఎపిఓల నిర్లక్ష్యదోరణి విడనాడాలన్నారు. మిడుతూరు, జూపాడు బంగ్లా, నందికోట్కూరు, డోన్ ప్రాంతాల్లో లెబర్ రిపోర్టింగ్ శాతం చాల తక్కువగా ఉందని ఏపిఓలు ఏమిచేస్తున్నారని కలెక్టరు ప్రశ్నించారు. సమావేశంలో హౌసింగ్ పిడి రామశేషు, జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిఆర్‌డిఎ పిడి శ్రీదర్‌రెడ్డి, నంద్యాల, డోన్ ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ శ్రీనివాసయాదవ్, నియోజకవర్గ స్పెషల్ అధికారులు, ఎంపిడిఓలు,తహశీల్దార్‌లు, ఎపిఓలు, సచివాలయ ఇజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందరెడ్డి హత్యకేసును చేధించడంలో జగన్ ప్రభుత్వం విఫలం
- సిబిఐ దూకుడు పెంచి నిందితులకు శిక్షపడేలా చూడాలి

కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః వైయస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తు మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కర్నూలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుర్రా వెంకటేశ్వర్లు అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యులుగా పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విశ్వేశ్వరయ్య సర్కిల్ చుట్టు వివేకానందరెడ్డి హంతకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, సైకో పోవాలి, సైకిల్ రావాలి అనే నినాదాలు చేస్తు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడి అవినీతి, అరాచకాలు, హత్యరాజకీయాలు ఎక్కువఅయ్యాయని దీనంతటికి సైకో జగన్ కారణమన్నారు. వివేకా హంతకులు ఏవరో తెలిసినప్పటికి సిబిఐ అరెస్టు చేయకుండా తాత్సారం చేస్తుందని జగన్ తన తమ్ముడు అవినాష్‌ను కాపాడుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్ మాట్లాడుతూ వివేకానందరెడ్డిని హత్యచేస్తే జగన్‌కు ఏం లాభమని కొడాలి నాని అన్నాడని ఇక్కడ గుర్తించుకోవాల్సిన అంశం ఏమిటంటే ఎన్నికల సమయంలో వివేకానందరెడ్డి హత్యను చంద్రబాబునాయుడు చేయించారని దీని ద్వారా రాజకీయ లబ్ది జగన్ పొంది నేడు సిఎం అయ్యారని కొడాలి నాని మంత్రి అయ్యాడనే విషయం గుర్తుపెట్టుకొని మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఎవైఎన్ బాబురాజ్, కర్నూలు మండల పార్టీ నాయకులు పేరపోగు రాజు, విజయ్‌కుమార్, చంద్రశేఖర్, ఎం సయ్యద్,షెక్షావలి, వెంకటసుబ్బయ్య,సోఫిబేగ్, ఎంజి నాగరాజు, బషీర్,నాగేశ్వర్‌రావు, ప్రసాద్, గంగారం, సయ్యద్ బాష, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో చిన్నతనం నుంచే అలోచన, సృజనాత్మకత పెంపొందించాలి
- జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో 160 సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శన

నంద్యాల విద్య, ఫిబ్రవరి 14, ప్రభాతవార్తః నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలంటే

చిన్నతనం నుంచే చదివే పాఠశాలల్లో అలోచన విధానం, సృజనాత్మకత పెంపొందించుకొని ప్రకృతిలోని ప్రతి అంశాన్ని పరిశీలించే అలవాటు చేసుకున్నవారే ఉన్నతస్థాయికి ఎదుగుతారని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ, ఆర్ఎఆర్ఎస్ శాస్త్ర వేత్త డా.నరసింహులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఎస్పీజి పాఠశాల యందు నిర్వహించారు. ఉప విద్యాశాఖాధికారి మహాబూబ్ బేగ్, ఎంఇఓలు బ్రహ్మం, రామసుబ్బయ్య, కోటయ్య, జిలాని, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రమణారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి సుందర్‌రావు, కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి, నాగేంద్రకుమార్, అన్